నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 15 డిసెంబర్ 2024 | పేజీలు 8

## ప్రయాణీకులు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదు - ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిత్యం వేలాది మంది వచ్చే ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా క్లీన్‌గా ఉండేందుకు చర్యలు చేపట్టాలని నెల్లూరు ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలన చేశారు. బస్టాండ్ ప్రాంగణంలో వర్షపు నీరు నిలుస్తున్నందున్న ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని, ఇందుకు కారణం వెనుక వైపు ఉన్న పంట కలువలో నీరు ప్రవహించకపోవడంతో మురుగు నీరు వెనుకకు వస్తుందన్నారు. ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి కలువను సరి చేయిస్తానని తెలిపారు. అలాగే ఇక్కడి దుకాణాలు రెస్ట్ రూమ్స్ అన్నీ క్లీన్‌గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులైజేషన్ అంశాన్ని పరిశీలించి

# న్యాయం చేస్తా

- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సీఎంకు వినతి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేశ్, కోచైర్మన్ కల్లూరి శ్రీనివాస్‌లు కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. యాక్ట్ 30/2023ను అనుసరించి జీవో 114 అమలు నేపథ్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ కొంత మేరకు పూర్తయిందని, నిలిచియిన రెగ్యులరైజేషన్ తిరిగి ప్రారంభించి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో పని చేసే కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని శాఖల ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు వెలువడి, 2024 ఏప్రిల్ -1 నుండి వారంతా రెగ్యులర్ ప్రాతిపదికన సేవలందిస్తున్నారని, అదే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులుగా ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీస్ వివరాలన్నీ 'నిధి పోర్టల్' ద్వారా నిక్షిప్తం చేయబడి, ఆయా శాఖాధిపతుల లాగిన్ల నుంచి ఆర్థిక శాఖకు చేరుకునే దశలో న్యాయ సలహా కోరుతూ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌కు దస్త్రం పంపించడం జరిగిందని, ఇదే సమయంలో సార్వత్రిక ఎన్నికల కోడ్‌తో ప్రక్రియ స్తంభించిందని వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2018లో కాంట్రాక్ట్ లెక్చరర్లకు 12 నెలల వేతనం ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారని, ఈ నేపథ్యంలో అప్పట్నుంచి 12 నెలల వేతనం పొందడం జరిగిందని, కానీ 2023-24 సంవత్సరానికి సంబంధించి పనిచేసిన 'మే' నెల వేతనం పెండింగులో ఉందని పరిష్కరించాలని కోరా రు. ప్రభుత్వ ఉద్యోగుల వలె కాంట్రాక్ట్ లెక్చరర్ల ఉద్యోగ విరమణ వయసును కూడా 62 ఏళ్లకు పెంచడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో దస్త్రం రూపొందిందని, దీనిని కూడా పరిష్కరించాలని కోరారు. ఇందుకు సీఎం స్పందిస్తూ..

-మిగతా 2లో

## క్యాన్సర్ హాస్పిటల్‌కు

## రూ.4 లక్షలు విరాళం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పటల్‌కు శనివారం స్వర్గీయ చింత లలితమ్మ జ్ఞాపకార్థం దేవల్ల శ్యామల రూ.4 లక్షల చెక్‌ను రెడ్‌క్రాస్ జిల్లా శాఖ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనజింగ్ కమిటీ సభ్యులు, ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎంవీ సుబ్బారెడ్డి, రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యం.నాగేశ్వర రావు, అర్థోపెడిక్స్ డాక్టర్ హరికృష్ణారెడ్డి, క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ భక్తవత్సల రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆత్మార్పణ దినోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అమర జీవి శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగాలను స్మరించుకుంటూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆ మహనీయుని వర్ధంతిని డిసెంబర్ 15న ఆత్మార్పణ దినోత్సవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆదివారం ఉదయం నగరంలోని ఆత్మకూరు బస్టాండు కూడలి వద్ద గల శ్రీ పొట్టిశ్రీరాములు విగ్రహానికి జిల్లా అధికారులు, పలువురు ప్రముఖులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పిస్తారు. అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్లోని సిబ్బంది పాల్గొని నివాళులర్పిస్తారు. అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమంలో నగర ప్రజలు, ప్రముఖులు పాల్గొని ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన ఆ ధన్యజీవికి నివాళులర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ సమస్యకు పరిష్కారమే జాబ్‌మేళా

- జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి మూడు నెలలకోసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం
- 100కు పైగా ఐటీ, నాన్ ఐటీ కంపెనీల ప్రాతినిధ్యం
- ఈసారి 10 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నది మా లక్ష్యం
- యువతకు ఉపాధి కల్పించాలన్న సీఎం చంద్రబాబు జాబ్‌మేళా నిర్వహణకు ప్రేరణ
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీని మెగా జాబ్‌మేళా ద్వారా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించే మెగా జాబ్‌మేళా వివరాలను ఆమె మీడియాకు వివరించారు. మూడు నెలల క్రితం సెప్టెంబర్ 14న నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు వెయ్యికి పైగా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రాష్టంలో నిరుద్యోగ సమస్య రూపుమాపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు ప్రేరణతో వారి ఆకాంక్షల మేరకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. రానున్న ఆదివారం వీపీఆర్ కన్వెన్షన్లో జరిగే మెగా జాబ్‌మేళా సందర్భంగా 100 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సారి విప్రో, టెక్ మహేంద్ర, అసెంచర్ లాంటి 14 ప్రముఖ ఐటీ కంపెనీలు జాబ్‌మేళాలో ప్రాతినిధ్యం వహించనున్నాయన్నారు. ఈసారి

-మిగతా 2లో

## కార్పొరేషన్ ప్రాంగణంలో

## పరిశుభ్రతను పాటించండి

నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ



వివరాలు 2లో

# నిరుపేదల ఆశీస్సులే చంద్రబాబుకు శ్రీరామ రక్ష

- 4 విడతలలో రూ.28,94,245 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశాం
- అనారోగ్య పీడితులను ఆదుకున్న సీఎంకు కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అధికారం లోనికి వచ్చిన 6 నెలల వ్యవధిలో అనారోగ్య పీడితులకు నాలుగుసార్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన చంద్రగిరి దేవరాజు రూ.66,651, ఇందుకూరు పేట గ్రామానికి చెందిన కాకాని నీరజ రూ.35 వేలు, కోవూరు గ్రామానికి చెందిన పాకం సుజాత రూ.85,044, కొడవలూరు గ్రామ వాసి మారంరెడ్డి కౌసల్యమ్మ రూ.2,02,483.. మొత్తం రూ.3,88,578 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు రూ.28,94,245 చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనారోగ్య పీడితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విడవలూరు టీడీపీ ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం టీడీపీ ఇంచార్జి అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశం పరిశీలించి న్యాయం చేస్తా

*(మొదటి పేజీ తరువాయి)*

కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ పెండింగ్ అంశంపై పరిశీలించి తగు న్యాయం చేస్తానని, 2024 మే నెల వేతనం సమస్య, 62 ఏళ్లకు సర్వీసు పొడిగింపు సమస్యను కూడా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగ సమస్యకు పరిష్కారమే జాబ్‌మేళా

*(మొదటి పేజీ తరువాయి)*


జరిగే జాబ్‌మేళా ద్వారా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 10 వేల మందికి పైగా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి తెలిపారు. నిరుద్యోగుల కళ్ళలో ఆనందం చూడాలన్నది ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ నిర్వహించే సామాజిక సేవలో భాగంగా తమవంతు సహాయంగా నిరుద్యోగ యువత కోసం వీపీఆర్ ఫౌండేషన్ జాబ్‌మేళా నిర్వహిస్తుందన్నారు. వీపీఆర్ లాంటి మహోన్నత వ్యక్తి ఎంపీ కావడం నెల్లూరు జిల్లావాసుల అదృష్టం అన్నారు. అనంతరం తెలుగుదేశం నాయకులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే సోదరులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు ఎంపీగా చాలా మంది పని చేశారని, ప్రజల కోసం పని చేసే ఎంపీని తొలిసారిగా చూస్తున్నానన్నారు. నిరుద్యోగ యువత కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిల ఆధ్వర్యంలో వీపీఆర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్‌మేళాను జిల్లావాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాసేవలో తరిస్తున్న వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విడవలూరు టీడీపీ ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు బెజవాడ వంశీరెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టీడీపీ ఇంచార్జి అడపాల అనీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో అపరిశుభ్రతకు తావు లేకుండా అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్యాలయం ప్రాంగణంలోని ఫౌంటెన్, క్యాంటీన్, పార్కింగ్ ప్రదేశం తదితరాలను కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిరుపయోగంగా పడి ఉన్న ప్రయాణికుల బగ్గీ వాహనాన్ని మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంలోని ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశం, జనరేటర్ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రం చేసి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా కార్యాలయ సిబ్బంది వాహనాల పార్కింగ్ ప్రదేశంలో బయట వ్యక్తుల వాహనాలు ఉంచకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఫౌంటేన్‌ల పనితీరును పరిశీలించి తిరిగి పని చేసేలా అవసరమైన అన్ని చర్యలు వెంటనే తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రాంగణంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఐరన్ వ్యర్థాలను వెంటనే తొలగించి పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచేలా ప్రతిరోజూ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఈఈలు శేషగిరిరావు, రంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన జెండా ఆవిష్కరణ





**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ 6వ డివిజన్ పప్పులవీధిలోని వాటర్ ట్యాంక్ వద్ద జనసేన పార్టీ జెండాను ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, జనసేన నాయకులు మంచకంటి శ్యామ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్, సుందర్ రామిరెడ్డి, జమీర్, నగర అధ్యక్షులు దుగ్గిసెట్టి సుజయ్‌బాబు, శ్రీరామ్, కృష్ణారెడ్డి, ఆలియా, రవికుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గుర్రం కిషోర్, ప్రసాద్‌యాదవ్, మనోజ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పూర్తయిన టిడ్కో ఇళ్లలో నివాసయోగ్యమైన వసతులు కల్పించి లబ్దిదారులు తమ నివాసాలకు రంపించే ఏర్పాట్ల విషయమై చర్చించారు. ఇల్లు లేని పేదలు ఉండకూడదని నిర్మించిన నాణ్యమైన ఇళ్ళ నివాసానికి వారు రాకపోవడం గురించి సుదీర్ఘ చర్చ జరిపారు. ముందుగా టిట్కో హౌసెస్ దగ్గర జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు కట్టడి చేయాలని, అల్లిపురం వద్ద అతిపెద్ద ట్యాంకర్ నిర్మించినప్పటికీ నీటి వసతి సరిగా అందించలేకపోవడం, మున్సిపల్ సిబ్బంది కొరత వంటి సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించి మిగిలిన పనులు పూర్తి చేసి స్వచ్ఛందంగా ప్రజలు వచ్చే ఏర్పాట్లు విషయం చర్చించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కిషోర్ గునుకుల, జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ జమీర్, రిషికేష్ యాదవ్, శరత్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం తెల్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు చుండి కేశవుల రెడ్డి, లత దంపతుల కుమార్తె శరణ్య వివాహా వేడుకలకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మకూరు డివిజన్‌లో సాగునీటి ఎన్నికలు ప్రశాంతం

**● 90చోట్ల ఏకగ్రీవం, 3చోట్ల నిలిచిన ఎన్నికలు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్‌లో శనివారం సాగునీటిసంఘాల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని స్తానిక ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. డివిజన్‌లో 93సాగునీటి సంఘాలుండగా ఆత్మకూరు మండలం బట్టేపాడు, మర్రిపాడు మండలంలోని నాగినేనిగుంట, చినమాచనూరు సాగునీటి సంఘాలకు ఓటర్లు ఎవరూ హాజరుకానందున ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిందని, మిగతా 90చోట్ల ఎన్నికల కార్యక్రమం నిర్వహించామని, అన్నిచోట్ల డైరెక్టర్లు, చైర్మెన్లు, వైస్ చైర్మెన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నోటిఫికేషన్ అనంతరం ఓటర్ల జాబితాల ప్రకారం ఎన్నికలకు సిబ్బందిని నియమించి అన్నీ ఏర్పాట్లు పకడ్బందీగా చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌బందోబస్తు కూడా ఏర్పాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన 3గ్రామాల్లో మళ్ళీ ఎన్నికలు ఎప్పుడు జరిగేది ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నిర్ణయిస్తామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# మహిమలూరు సాగునీటిసంఘు చైర్మెన్, వైస్‌లు ఏకగ్రీవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు చెరువు సాగునీటిసంఘు చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మహిమలూరు టిడిపి నాయకుడు వల్లూరు వెంకటరమణారెడ్డిల చొరవ, ప్రయత్నంతో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు టిడిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, టిడిపి నాయకులు కొప్పోలు రమణమ్మ, నాగమోహన్‌రెడ్డిలు ఈఎన్నికలను పర్యవేక్షించారు. చైర్మెన్‌గా తెలుగుదేశంకు చెందిన వల్లూరు చంద్రమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మెన్‌గా రంపతోటి పుల్లయ్యలు ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా రావూరు చినవెంకయ్య, యర్రంరెడ్డి రమణారెడ్డి, కంచింరెడ్డి లక్ష్మిరెడ్డి, మెటుకూరు ధర్మారెడ్డి, వరికూటి శ్రీనివాసులురెడ్డి, తోటసురేంద్రబాబు, పందిళ్ళపల్లి రమణయ్య, రాపూరు కృష్ణారెడ్డి, గాడిపర్తి శ్రీనివాసులు, గుమ్మారత్నమ్మలు ఎన్నికయ్యారు. వారిని ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, టిడిపి మండల నాయకుడు వల్లూరు వెంకటరమణారెడ్డి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, పలువురు టిడిపి నాయకులు, రైతులు, గ్రామస్థులు అభినందించారు.

# ఆత్మకూరు సాగునీటిసంఘు చైర్మన్‌గా మాదాల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువు సాగునీటిసంఘు చైర్మన్‌గా పేరారెడ్డిపల్లికి చెందిన మాదాల మస్తాన్‌నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సాగునీటి సంఘు ఎన్నికలు నిర్వహించగా అందరూ కూటమి అభ్యర్థులే నామినేషన్లు దాఖలు చేయగా వారిలో అధ్యక్షులుగా తెలుగుదేశంకు చెందిన రైతు మాదాల మస్తాన్‌నాయుడు, వైస్ చైర్మన్‌గా బిజపెపికి చెందిన డేగా పెంచలరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా చిట్టమూరు వెంకురెడ్డి, గున్నం నారశింహారెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, లక్ష్మిశెట్టి సునీతలు కూటమి తరపున ఎన్నికయ్యారు. మస్తాన్‌నాయుడు రైతుగా, తెలుగుదేశం నాయకుడుగా ఉండగా ఆయన గతంలో ఆత్మకూరు చెరువు సాగునీటిసంఘు వైస్‌చైర్మెన్‌గా వ్యవహరించారు. చైర్మెన్‌గా ఎన్నికైన మస్తాన్‌నాయుడును పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు తదితరులు అభినందించారు. స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆశీస్సులతో మస్తాన్‌నాయుడు సాగునీటిసంఘు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మస్తాన్‌నాయుడు మాట్లాడుతూ.. అందరూ తనను ఆశీర్వదించి చైర్మన్‌గా ఎన్నుకోవడం సంతోషదాయకమని, చెరువు అభివృద్ధికి, రైతులకు సక్రమంగా సాగునీరందించేందుకు తనవంతుగా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి రామనారాయణరెడ్డి, స్థానిక తెలుగుదేశం నాయకుల సహకారంతో చెరువు అభివృద్ధికి కృషిచేస్తానని మస్తాన్ నాయుడు పేర్కొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలు తనిఖీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రాజా గారి వీధి అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, చాకలి వీధి అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా క్షయ నివారణా కేంద్రంలో ఉన్న ల్యాబ్‌ని, ఐసీటీసీని, బీబీనగర్‌లో ఉన్న డామియల్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్‌ని జిల్లా ఎయిడ్స్ అండ్ క్షయ నివారణ అధికారి ఎస్.కె ఖాదరవల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైతే రెండు వారాల నుంచి దగ్గు, జ్వరము, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారు దగ్గరలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో కఫం పరీక్షలు, ఎక్సరే చేయించుకోవాలని, ఎవరికైతే చర్మంపై స్పర్శ లేని రాగి వర్ణపు రంగు గల మచ్చలు ఉంటాయో వారందరూ లెప్రసీ పరీక్షలు చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా చాకలి వీధిలోని అర్బన్ ఆరోగ్య కేంద్రంలో గల ల్యాబ్ ను సందర్శించి ల్యాబ్‌లో ఉన్న ల్యాబ్ కాన్సుమబుల్స్‌ని తనిఖీ చేశారు.



అదేవిధంగా డామియల్ ఫౌండేషన్‌లో ఉన్న లెప్రసీ పేషెంట్లతో డైరెక్ట్‌గా మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి లెప్రసి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, టిబి నివారణ సిబ్బంది, డ్యామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ యొక్క సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపాడులో 13 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

**▶ 3 సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో శనివారం 16 సాగునీటి సంఘాలకు సంబంధించి ఎన్నికలకు అధికారులు సిద్ధం చేసి సాగించారు. అందులో 13 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కాగా 3 సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా పడడం జరిగిందని ఇన్‌చార్జ్ తాసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. వివిధ కారణాల వల్ల ఈ ఎన్నిక వాయిదా పడినట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగినేనిగుంట, పెదమాచానూరు, పెగళ్లపాడుకు సంబంధించిన సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదా పడింది అన్నారు. ఈ ఎన్నికలు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పగడ్బందీగా నిర్వహించారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల మధ్య ఎన్నికలు జరిగాయి. అయితే ప్రశాంతంగా ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. వాయిదా పడిన సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఉప ఎన్నికలు జరగనున్నాయి.

## సజావుగా సాగిరి సాగునీటి ఎన్నికలు

**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం పెద్దకొండూరు గ్రామ సాగునితీ సంఘం ప్రాధేసికా అయినా 6 గురు సభ్యులను ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలు మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకటరామారావు, మొక్క హజరత్ రావు, వెళ్ళంకి కొండపనాయుడు, ఇరుపనేని రవీంద్ర, బొల్లినేని ఆదినారాయణ, రాయళ్ళ కొండపనాయుడు, చుక్కపల్లి షణ్ముఖ్ రావు, ద్రోణాదుల వెంకటేశ్వర్లు, ద్రోణాదుల శ్రీనివాసులు, కాట్రగుంట నారాయణ, గంజాం మస్తాన్, షేక్ ఉస్మాన్, పార్టీ కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు రైతులు పాల్గొన్నారు. సాగునీటి సంఘం అధ్యక్షులుగా ద్రోణాదుల రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా గూడా తిరువెంగళరెడ్డి, సభ్యులుగా బొల్లినేని శ్రీనివాసులు నాయుడు, జంగా శ్రీనివాసులురెడ్డి, గన్నమనేని కొండపనాయుడు, కంచంరెడ్డి వరదరెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన అభ్యర్థులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి అభినందనలు తెలియజేశారు.

## సాగునీటి ఎన్నికలను పర్యవేక్షించిన ఈఈ, ఆర్డీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్‌లో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల నామినేషన్లు, ఎన్నికల ప్రక్రియను స్థానిక ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.వెంకటేశ్వర్లు, ఆర్డీవో భూమిరెడ్డి పావనిలు పర్యవేక్షించారు. పలుకేంద్రాల్లో వారు పర్యటించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. నియమావళిమేరకే ఎన్నికల కార్యక్రమం నిర్వహించాలని వారు సూచించారు. బందోబస్తును కూడా వారు పరిశీలించారు. రైతులు ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. ఈ ఎన్నికలకోసం ఇటీవల నోటిఫికేషన్ జారీచేయగా శనివారం ఎన్నికలు నిర్వహించారు.



# మండలంలో 14 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో 14 సాగునీటి సంఘాలకు ఎన్నికలు శనివారం నిర్వహించగా 14 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి మండలంలోని 14 నీటి సంఘాలలోని ఒక్కొక్క ప్రాదేశిక సభ్యులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దాంతో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండలంలోని అనుమసముద్రం సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా నలిశెట్టి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా పామూరు వెంకటేశ్వర్లు తెల్లపాడు సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా లెక్కల విజయభాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా లెక్కల రమణారెడ్డి పందిపాడు నీటి సంఘానికి అధ్యక్షులుగా అల్లంపాటి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులుగా మురుకూటి రవీంద్రారెడ్డి శ్రీకొలను నీటి సంఘానికి అధ్యక్షులుగా నంది ప్రభావతి ఉపాధ్యక్షులుగా నూకరాజు మాలకొండ రెడ్డి గుడిపాడు నీటి సంఘానికి అధ్యక్షులుగా దేవరాల హజరత్ అయ్యా ఉపాధ్యక్షులుగా మతకాల రవి కుప్పురుపాడు నీటి సంఘానికి అధ్యక్షుడిగా చెవుటూరు సురేష్ బాబు ఉపాధ్యక్షులుగా మల్లీ నేనివెంకట శేషయ్య చౌట భీమవరం నీటి సంఘానికి అధ్యక్షుడిగా దామెర హజరత్ అయ్యా ఉపాధ్యక్షుడిగా మాదాల మస్తానయ్య పొనుగోడు నీటి సంఘానికి అధ్యక్షుడిగా మల్లీనేని వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా గన్నవరపు శ్రీహరి గుంపర్లపాడు నీటి సంఘానికి అధ్యక్షులుగా ధలువాయి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా మూలే జగన్మోహన్‌రెడ్డి జమ్మవరం నీటి సంఘం అధ్యక్షులుగా మానికొండ రమణయ్య ఉపాధ్యక్షులుగా పట్టం శ్రీనివాసులు చిరమణ సాగునీటి సంఘానికి అధ్యక్షులుగా కొప్పోలు ప్రసాద్ ఉపాధ్యక్షులుగా పోలేపల్లి గోపాల్ రెడ్డి రాజవోలు నీటి సంఘానికి అధ్యక్షులుగా గొల్లప్రోలు శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా కోటకొండ రమణమ్మ చిన్నబ్బిపురం నీటి సంఘానికి అధ్యక్షులుగా మబ్బు వెంగయ్య ఉపాధ్యక్షులుగా ఉప్పలపాటి మాలాద్రి పెద్దభిపురం నీటి సంఘానికి అధ్యక్షులుగా పల్లా రామయ్య ఉపాధ్యక్షులుగా అల్లంపాటి పెద్ద వెంగళరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పెద్దబ్బీపురం గ్రామంలో నీటి సంఘ ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రసీదులలో వీఆర్వో సంతకం మాత్రమే ఉందని తహసిల్దార్ సంతకం లేదని ఇరకాసులు పెట్టి తమని ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనార్హులమంటూ బయటకు పంపారని జనసేన తరఫున పోటీ చేసిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జమ్మవరం గ్రామంలో కూడా ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా లేవని అధికారులు తిరస్కరించారు. దాంతో జమ్మవరం పెద్దబ్బీపురం గ్రామాల్లో రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలియజేశారు. పెద్దబ్బీపురం గ్రామంలో సాగునీటి సంఘ ఎన్నికల సందర్భంగా సంఘం సీఐ వేమారెడ్డి ఆధ్వర్యంలో నలుగురు ఎస్సైలు ఇద్దరు సిఐల పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా ఏఎస్పేట మండలంలో జరిగిన సాగునీటి సంఘ ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగింది.

# బ్రహ్మదేవి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఆలూరి

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి కృతజ్ఞతలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి వెంకట విష్ణువర్ధన్ రావు శర్మ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. శనివారం స్థానిక హై స్కూల్ నందు ఎన్నికల ప్రక్రియ నిర్వహించగా ఏకగ్రీవంగా రైతులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సారంగం రమణయ్య ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల అధికారి మధుసూదన్ గెలుపు ధృవీకరణ పత్రాన్ని ఆయనకు అందజేసి అభినందించారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆయన ఎన్నిక కావడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూ పార్టీని నమ్ముకుని సిద్ధాంతాల పరంగా నడుస్తూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో ఉంటూ రాజకీయాలు చేస్తున్న ఆయనకు తగిన గుర్తింపు ఇస్తూ సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష పదవిని అప్పచెప్పింది. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, మాజీ ఎంపీపీ దీనయ్య, మధు, పాపయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా జరిగిన సాగునీటి సంఘాలు ఎన్నికలు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాగునీటి సంఘాలు ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా మందిపాటి ప్రవీణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రామన్నపాళెం సెగ్మెంట్ ఆరు గ్రామాలకు గాను ఎన్నికల జరిగాయని ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా మంది పాటి రమణారెడ్డిని అధ్యక్షుడుగా మోదేగుంట గ్రామానికి చెందిన సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీదర్ నాయుడుని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని, 12 మందిని సభ్యులు ఎన్నోకోవడం జరిగిందన్నారు. ఈ ఆరుగ్రామాలకు సంబంధించిన రైతులు పట్ల క్రమ శిక్షణతో ఉండాలని రైతులకు ఎక్కడ సమస్య లేకుండా చూడాలని మీ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరువురు యోగానంద రెడ్డి, పోచంరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి, దేగ దయాకర్ రెడ్డి, కరకటి మల్లికార్జున, బాబి మయూరి, సిద్ధార్థ, పొన్నూరు చంద్ర, సునీల్ రెడ్డి, నాశన ప్రసాదు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో సాగునీటి ఎన్నికలు ప్రశాంతం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగుమాటి వేంకట క్రిష్ణారెడ్డి సహకారంతో శనివారం మండలంలోని అన్ని పంచాయతీలో ఎన్నికలు సజావుగా సాగాయి. ఈ సాగు నీటి సహకార సంఘం ఎన్నికలలో మండలంలోని ఎస్వీ పాలెం పంచాయతీ ఏద్దల చేరువు 6 టీసీలు ప్రసిడెంట్‌గా రామలింగ రాజు, వైస్ ప్రెసిడెంట్ అన్నంగి సీనయ్య ఎన్నిక అయ్యారు, అల్లిమడుగు సప్లై ఛానల్ 12 టీసీలు ప్రెసిడెంట్‌గా పేయ్యల సీనయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా కడియాల శ్రీరాములు ఎన్నికయ్యారు ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య, కాకి తిరుపతి, రాజు ప్రసాద్, అన్నంగి శేషయ్య గ్రామస్తులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## 6 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆరు సాగునీటి సంఘాలకు అధికారులు శనివారం ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవం కావడం జరిగింది. ముత్తుకూరు, పంటపాలెం, పిడతా పోలూరు, బ్రహ్మదేవి, పైనం పురం, పొట్టెంపాడు సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. దీంతో ప్రభుత్వ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయా సంఘాల అధ్యక్షులు ఎన్నికల నిబంధనలు మేరకు గెలుపు ధృవీకరణ పత్రాలు ఎన్నికల అధికారుల నుంచి తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘాల అధ్యక్షులు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ పరిపాలనలో యధాతథంగా సాగునీటి వినియోదారుల సంఘాలు పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహకారంతో రైతులకు సేవలు చేస్తామన్నారు.

## సాగునీటి ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఏకగ్రీవం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో జడదేవి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గండిపాలెం ప్రాజెక్టు 5వ నెంబర్ కాలువ సంబంధించి డిస్ట్రిబ్యూటరీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా పులివర్తి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా యెనుగంటి నాగేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు పోలింగ్ అధికారులు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అధ్యక్షులు పులివర్తి ప్రసాద్, ఉపాధ్యక్షులు యెనుగంటి నాగేశ్వరరావు, సభ్యులు పట్టిబోయిన నాగయ్య, మాగంటి వెంగయ్య, బొడ్డు శివారెడ్డి, అల్లూరి రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వరికుంటపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుట్టం గోపి, పొద మాధవ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి గుడిలో కార్తీక పౌర్ణమి కార్యక్రమం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు డిసెంబర్ 15 2024న ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం లో సాయంత్రం గం 5.30 లకు దీపారోపణ, లంకాదహనం, పేట ఉత్సవం జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి తెలిపినారు.

# లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి

**ట్రీస్ అధ్యక్షుడు షేక్ నౌరాజ్**

**అప్రమత్తతే సైబర్ నేరాలకు విరుగుడు**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకునేవారు,మోసపూరిత లాటరీ స్కీములు పట్ల అప్రమత్తత అవసరమని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ, అధ్యక్షుడు షేక్.నౌరాజ్, కార్యదర్శి షేక్ అహ్మద్ అన్నారు. శనివారం నెల్లూరు జనార్ధన్ రెడ్డి కాలనీలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ నౌరాజ్ మాట్లాడుతూ అప్పుల విషయంలో జాగ్రత్తగా వుండాలని, గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే అప్పులు తీసుకోవాలని సూచించారు. గతంలో లోన్ యాప్‌ల బారిన పడి అధిక వడ్డీలు కట్టలేక, బ్లాక్ మెయిలింగ్ తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన సంగతి గుర్తుచేశారు. ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన




కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్స్ ఎ.చంద్రశేఖర్, కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజియా బేగం, బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్స్‌ను తొలగించడం తగదు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైద్య ఆరోగ్య శాఖలో దాదాపు 20 సంవత్సరాలుగా సేవలందించిన హెల్త్ అసిస్టెంట్స్‌ను తొలగించడంతో హెల్త్ అసిస్టెంట్స్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక కొన్ని కుటుంబాల్లో వారి తండ్రులు ఇద్దరూ.. కోర్టు మెమోతో కొనసాగుతున్న మరి కొంతమందిని తొలగిస్తారనే భయంతో గుంటూరు జిల్లాలో మలేరియా విభాగంలో సేవలు అందిస్తున్న హెల్త్ అసిస్టెంట్ కొల్లి లక్ష్మణ రావు ఈరోజు గుండెపోటుతో మృతి చెందడం వైద్య ఉద్యోగులను కలచి వేసిందని, బాధిస్తుందని ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ బి.కమల్, కిరణ్‌లు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నియామకాల అనుసరించి తెలంగాణ హైకోర్టు తీర్పు అమలు చేయడంతో ఈ విధమైన నష్టం వాటిల్లిందని, అనేక కుటుంబాలు అతలాకుతలం అయిపోతున్నాయని, తెలంగాణ హైకోర్టు తీర్పును గౌరవిస్తూ రిటైర్మెంట్‌కు చేరువలో ఉన్న, ఇంకా ఎలాంటి ఉద్యోగానికి పోలేని స్థితిలో ఉన్న, హెల్త్ అసిస్టెంట్లను వారి కుటుంబాల పరిస్థితులను మానసిక వేదనను గుర్తించి ప్రభుత్వం యధావిధిగా హెల్త్ అసిస్టెంట్స్‌ను కొనసాగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్ జిల్లా ట్రెజరర్ మజురుల్లా విజ్ఞప్తి చేశారు.

# సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షులు బాబు నాయుడు**

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 5 ఏకగ్రీవం కావడం విశేషం. కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఈదురు గ్రామానికి చెందిన రాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి, (బాబు నాయుడు) వెంకన్న పాలెంకి సంబందించి చింతా సీతారామయ్య, ఆములూరు గుడ్లూరు గోపాల్ నాయుడు, మాచర్ల వారి పాలెం సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వరిగొండ బొమ్మి కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగాకోడూరు నీటి సంఘం అధ్యక్షులు బాబు నాయుడు మాట్లాడుతూ,, కూటమి ప్రభుత్వ పాలనలో సాగునీటి సంఘం ఎన్నికలు జరగడం



అభినందనీయమన్నారు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్ఫూర్తితో కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం నా అదృష్టమన్నారు. తాను చైర్మన్‌గా కోడూరు ఈదూరు చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతాంగానికి 24గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం సభ్యులతో పాటుగా, దొరబాబు అవినాష్ భక్తని రామాంజనేయులు, ఈదూరు నేతలు కూడా పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో సాగునీటి ఎన్నిక ఏకగ్రీవం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండలంలో శనివారం నిర్వహించిన గొల్లపల్లి సంబంధించిన సోమశిల 24ఎల్ గొల్లపల్లి కాలువకు 12 టీసీలు నీటి వినియోగదారుల ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా ఉడత హజరత్తయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా గంగారపు రమణారెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నిక కావడమైంది.

## కలిగిరి టౌన్ నీటి సంఘం అధ్యక్షులుగా రామయ్య



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి టౌన్ పెద్ద చెరువు సంబంధించి నీటి సంఘాల ఎన్నికలు కలిగిరి జడ్పీ హైస్కూల్ నందు జరిగాయి. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ.. నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా శనివారం నామినేషన్ ప్రక్రియ కొనసాగిందని నామినేషన్ ప్రక్రియలో కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో నామినేషన్లు ఏకగ్రీవం అయ్యాయని సురేష్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా అధ్యక్షులుగా నిశంకర రామయ్యని సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని, నూతన అధ్యక్షులుకి ధ్రువీకరణ పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు రామయ్య మాట్లాడుతూ.. కలిగిరి చెరువుకు సంబంధించి డెవలప్మెంట్ చేయడానికి అవకాశం ఇచ్చిన కలిగిరి గ్రామ ప్రజలకు రైతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఉసా మాల్యాద్రి, కొండపల్లి వెంకటరావు, కల్లయ్య, కృష్ణంశెట్టి దిలీప్ కుమార్, రామయ్య, సురేష్, వెంకటేశ్వర్లు ,నాగేశ్వరరావు, సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బి.చిరువెళ్ళలో రెవిన్యూ సదస్సు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బి.చిరువెళ్ళలో శనివారం తహశిల్దారు వి.సుధీర్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూసదస్సులు నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా శనివారం బోయలచిరువెళ్ళలో సదస్సు నిర్వహించారు. తహశిల్దారు వి.సుధీర్ ప్రజలనుండి రెవిన్యూసమస్యల విషయమై అర్జీలు స్వీకరించి వాటిని ప్రత్యేకంగా నమోదు చేసుకున్నారు. ఆయా సమస్యలగురించి అర్జీదారులనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసమస్యలను అత్యంత ప్రాధాన్యతనిస్తూ విచారించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తహశిల్దారు అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యుటి తహశిల్దారు, విఆర్వో, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవమైన సాగునీటి సంఘం ఎన్నికలు






**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలను అధికారులు నిర్వహించారు. రేబాల, పెనుబల్లి, వవ్వేరు, దామరమడుగు, వవ్వేరు కొత్త కాలువ గ్రామంలో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా 57 మంది టీసీ సభ్యులను ఎన్నుకున్న అనంతరం నీటి సంఘం ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్నారు. పెనుబల్లి గ్రామంలో జరిగిన ఎన్నికల్లో కనిగిరి రిజర్వాయర్ సదరన్ ఛానల్ ఆయకట్టు కింద ప్రెసిడెంట్‌గా గుమ్మ విష్ణువర్ధన్, వైస్ ప్రెసిడెంట్గా మునగర మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వవ్వేరు కాలువ కింద ప్రెసిడెంట్‌గా బత్తల హరికృష్ణను, వైస్ ప్రెసిడెంట్గా ముకుంద మహేంద్రను ఎన్నుకున్నారు. అలాగే రేబాల కాలు కింద ప్రెసిడెంట్‌గా నెల్లూరు రమణారెడ్డిని, వైస్ ప్రెసిడెంట్‌గా కైలాసం హరినాథ్ రెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే దామరమడుగు కాలువ కింద ప్రెసిడెంట్‌గా బి వెంకట్ రెడ్డిని, వైస్ ప్రెసిడెంట్‌గా తమ్మిరెడ్డి వెంకట శేషయును ఎన్నుకున్నారు. అలాగే కొత్త వవ్వేరు కాలువకు ప్రెసిడెంట్‌గా చెక్క గిరిబాబును, వైస్ ప్రెసిడెంట్‌గా సోము దొరసానమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అధికారులు వెల్లడించారు. ఎన్నికలలో గెలుపొందిన వారిని నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలలో గెలుపొందిన సభ్యులు రైతు సమస్యలపై దృష్టి పెట్టి మీ పరిధిలోని కాలువలకు వచ్చిన నిధులను కమిటీలతో చర్చించి ఉపయోగించుకోవాలని తెలిపారు. కాలువల పూడిక తీత పనులపై ప్రధానంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో అందరూ సమన్వయంగా పనిచేసుకొని ముందుకు సాగాలని కోరారు. అలాగే నీటి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన వారు వేమీరెడ్డి ప్రశాంత్ రెడ్డికి పేరు తెచ్చేలా ప్రతి ఒక్కరు ప్రతి ఒక్క రైతుకి ఉపయోగపడేలా పనిచేయాలని వారికి తెలియజేశారు.

# ప్రశాంతంగా సాగునీటి సంఘ ఎన్నికలు

**- 8 సంఘాలను కైవసం చేసుకున్న టీడీపీ సానుభూతిపరులు**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** దాదాపు పది సంవత్సరాల తర్వాత జరిగిన సాగునీటి సంఘ ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో ఉన్న 8 ట్యాంకుల సాగునీటి సంఘ ఎన్నికలను టీడీపీ సానుభూతిపరులు కైవసం చేసుకున్నారు. ఇందులో విడవలూరు ట్యాంకు చైర్మన్‌గా పాశం శ్రీహరిరెడ్డి ఎన్నికవ్వగా వైస్ చైర్మన్‌గా అడపాల సీతారామరెడ్డి ఎన్నికయ్యారు. అలాగే ముదివర్తి ట్యాంకుకు చైర్మన్‌గా గానుగ పంట రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్గా మనం సూర్య ప్రసాదు, ఊటుకూరు ట్యాంకుకు చైర్మన్‌గా అని శెట్టి రామకృష్ణ, వైస్ ఛైర్మన్‌గా తాతా శ్రీహరి, వావిళ్ల ట్యాంకు చైర్మన్గా బెజవాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా తాతా ప్రభాకర్, పార్లపల్లి ట్యాంకు చైర్మన్‌గా అడపాల జనార్దన్ రెడ్డి, అలాగానిపాడు ట్యాంకు చైర్మన్గా కొనుగోటి నారాయణ, వారిని ట్యాంకు చైర్మన్‌గా ఆవుల రవిచంద్ర, వైస్ చైర్మన్‌గా చిన్నికృష్ణ, దంపూర్ ట్యాంకు చైర్మన్గా దూది విజయ రాఘవన్, ఎన్నిక కాక దంపూర్ ట్యాంకు వైస్ చైర్మన్ ఎన్నికలు పరిస్థితుల్లో నెలకొనడంతో ఆ ఎన్నికలు వాయిదా వేశారు. ఎన్నికైన చైర్మన్లు వైస్ చైర్మన్‌లకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మండలంలోని ఎనిమిది ట్యాంకులకు చెందిన సాగునీటి ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలసి ఆశీస్సులు అందుకున్నారు. గెలుపొందిన చైర్మన్లు వైస్ చైర్మన్లు రైతులు కందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వారిని అభినందించారు.

## ఘనంగా స్వామి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని దండిగుంట దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం స్వామి అమ్మవారు విగ్రహ ప్రతిష్టలు వైభవంగా నిర్వహించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో నిర్మించిన ఈ ఆలయం ప్రారంభోత్సవ వేడుకలో భాగంగా గత మూడు రోజుల నుంచి వివిధ కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. చివర రోజైన శనివారం ఆలయంలో స్వామి అమ్మ వాళ్ళ విగ్రహ ప్రతిష్ట చేపట్టి ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి, అభిషేకాలు, ప్రాణ ప్రతిష్ట, కలిసి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవాలను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## లోక్ అదాలత్‌లో 1126 కేసులు పరిష్కారం

**49.34లక్షల రుసుము వసూలు**




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శనివారం సీనియర్ సివిల్‌జడ్జి బి.గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 1126 కేసులు రాజీ మార్గంలో పరిష్కారం కాగా అపరాధరుసుముగా 49లక్షలా 34వేలా 682రూపాయలు వసూలయ్యాయి. ఇరువర్గాల కక్షిదారులను హాజరు పరచగా వారితో మాట్లాడిన న్యాయమూర్తి కేసులను పరిష్కరించారు. సిసి(ఐపిసి) కేసులు 37, సిసి(అడ్మిన్) కేసులు 33, ఎన్ఐ యాక్ట్ కేసులు 4, ఓఎస్(ఎం)కేసులు 4, ఓఎస్(టి)కేసులు 1, ఇపికేసులు 2, ఎక్సైజ్‌కేసులు 28, ఎస్‌టిసి కేసులు 1000, బ్యాంక్ పిఎల్‌సి కేసులు 10, బిఎస్ఎన్ఎల్ కేసులు 7 లోక్‌అదాలత్‌లో పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో జూనియర్‌సివిల్‌జడ్జి ఎల్.జగదీష్‌కుమార్, లోక్‌అదాలత్ మెంబర్లు ఎల్.వి.రమణయ్య, నందా ఓబులేశు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల ఎన్నికలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో శనివారం జరిగిన 34 సాగునీటి సం ఘాల ఎన్నికలు ఏకగ్రీమైనట్లు జలవనరలు శాఖ డీఈ, నోడల్ అధికారి కె.చంద్రమౌళి పేర్కొన్నారు. సీతారామపురం మండలంలో 6, ఉదయగిరి మండలం 11 చెరువులతోపాటు గండిపాళెం జలాశయం పరిధిలోని 17 డిసి బ్యాటరీలకు ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్షులతోపాటు సభ్యుల ఎన్నిక ఏకగ్రీమైందన్నారు.

**టీడీపీ నాయకుల సంబరాలు :** ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో మండలంలో 11 చెరువులు, ఆరు డీసీ బ్యాటరీలకు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ ఏకగ్రీవంగా చేజిక్కించుకొందని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యాన్న పేర్కొన్నారు. శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక, ఉపాధ్యకులతో స్థానిక పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంతో ఆయకట్టు రైతులు సైతం సహకరించి సాగునీటి ఎన్నికలను ఏకగ్రీవంగా చేయడం అభినందనీయమన్నారు.

## ఏకగ్రీవంగా సాగునీటి సంఘాల ఎన్నికలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో శనివారం జరిగిన 34 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీమైనట్లు జలవనరలు శాఖ డీఈ, నోడల్ అధికారి కె.చంద్రమౌళి పేర్కొన్నారు. సీతారామ పురం మండలంలో 6. ఉదయగిరి మండలం 11 చెరువులతోపాటు గండిపాళెం జలాశయం పరిధిలోని 17 డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్షులతోపాటు సభ్యుల ఎన్నిక ఏకగ్రీమైందన్నారు.

## ఎన్నికలు పరిశీలించిన తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం కొడవలూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాగునీటి సంఘాలు ఎన్నికలలో భాగంగా 9 సెగ్మెంట్లలలో పర్యవేక్షణ చేసి ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామని పగడ్బందీగా ఎన్నికల నిర్వహించమని తెలియజేశారు. ఈ ఎన్నికలలో 9మంది అధ్యక్షులను తొమ్మిది మంది ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారని స్ఫూర్తిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సర్వేయర్ మహేంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక హెూలి ఏంజల్స్ హైస్కూల్ నందు శనివారం విద్యార్థినీలకు గణిత ముగ్గుల పోటీలు నిర్వ హించారు. ఈ ముగ్గుల పోటీల్లో అధికమంది విద్యార్థినీలు పాల్గొన్నారని, ప్రతిభా చూపిన విద్యార్థినీలకు బహుమతులు అందజేస్తామని కరస్పాండెంట్ వీ.సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు కరుణకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం







**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో ఆరు చెరువులకు ఎన్నికలు జరగగా తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులు ఐదింటిని, జనసేన పార్టీ ఒక స్థానాన్ని ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. సీతారామపురం ఊర చెరువు అధ్యక్షులుగా జనసేన పార్టీ బలపరిచిన నీలి రత్తయ్య, సోమచెరువు అధ్యక్షులుగా సింగల వెంకటేశ్వర్లు, పబ్బులేటిపల్లి చెరువు అధ్యక్షులుగా మహిమలూరు రామయ్య, మారంరెడ్డిపల్లి చెరువు అధ్యక్షులుగా యనమల సుబ్బారావు, చిన్నగంపల్లి చెరువు అధ్యక్షులుగా గోపి దేశీ అచ్చమ్మ, బసినేనిపల్లి చెరువు అధ్యక్షులుగా అంబవరం రమణా రెడ్డి, ఎన్నికయ్యారు అని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో తమకు పదవులు ఇప్పించిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు భోగినేని కాశీ రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో చెరువుల అభివృద్ధికి ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. చెరువులలో నుంచి మట్టి దోపిడీని అరికడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, భోగినేని కాశీ రావు గాంధీ, ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, ఎడమ ప్రవీణ్, రఘు, సింగాల నాగేష్, నేలటూరి జాషువ, పిన్ని బోయిన రమణయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఉమ్మడి కూటమి హవా

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సాగునీటి సంఘాల ఎన్నికలలో ఉమ్మడి కూటమి హవా తిరిగిలేని శక్తిగా నెలకొంది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు నేతృత్వంలో గండిపాలెం, నక్కల గండి ప్రాజెక్టు పరిధిలోని 20 సాగునీటి సంఘాలు సంబంధించి అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకోవడంలో మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మండలంలోని నాయకులతో కలిసి అన్ని ఏకగ్రీవమయ్యాల కీలక పాత్ర పోషించారు. శనివారం వరికుంటపాడు మండలంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 20 సాగునీటి సంఘాలు ఉండగా అందులో 11చెరువులకు, గండిపాలెం, నక్కల గండి ప్రాజెక్టుల పరిధిలో 9 డిస్ట్రిబ్యూటరీలకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 20 సాగునీటి సంఘ అధ్యక్షులు గాను 120 టిసి సభ్యులు ఏకగ్రీమయ్యారు. వీరిలో దాదాపు 80 శాతం మంది పైగా ఉమ్మడి కూటమి మద్దతుదారులే కావడంతో నీటి సంఘాల అధ్యక్షుల పదవులను అధికార కోటమే రైతులు కైవసం చేసుకున్నారు. ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు పోలింగ్ అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండలం లోని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో తమకు పదవులు ఇప్పించిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో చెరువుల అభివృద్ధికి ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వ పరిపాలనలో యధాతథంగా సాగునీటి వినియోదారుల సంఘాలు పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో రైతులకు సేవలు అందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో విజయానికి తోడ్పాటు అందించిన మండలంలోని ప్రతి రైతులకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలలో ఉమ్మడి కూటమి హవా నెలకొనడంతో మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

# హాస్టళ్ళను తనిఖీ చేసిన వైద్యాధికారిణి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రభుత్వ హాస్టళ్ళను స్థానిక అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా తనిఖీ చేశారు. గురుకుల బాలికల పాఠశాల హాస్టల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, బిసి బాలుర, ఎస్‌సి బాలుర, బిసి కాలేజి, ఎస్‌సి బాలికల హాస్టళ్ళను ఆమె తనిఖీ చేశారు. ఆయా హాస్టళ్ళలో వంటకాలను పరిశీలించారు. పరిసరాలు, పరిశుభ్రతను కూడా పరిశీలించారు. మౌళిక వసతులను పరిశీలించారు. తాజాగా ఉన్న ఆహారాన్నే విద్యార్థులకు పెట్టాలని ఆమె వసతి గృహ సంక్షేమాధికారులకు సూచించారు. విద్యార్థులు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. టాయిలెట్లను బాగా శుభ్రం చేయాలని ఆమె సూచించారు. కిటికీలకు తప్పకుండా మెష్ ఏర్పాటు చేయాలన్నారు. దోమలనివారణకు తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆమె సూచించారు. ప్రతినెలా తమ సిబ్బంది వైద్యపరిక్షలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. విద్యార్థులకు జ్వరం, జలుబు, దగ్గు, కడుపునొప్పి తదితర సమస్యలుంటే వెంటనే తమ మాస్పిటల్‌కు రావాలని ఆమె సూచించారు. ఈ



కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సిద్ధం సుధాకర్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఏ.స్పందన, బి.పద్మనాభరెడ్డి, ఏఎన్ఎం సుభహానీ, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి, ధనలక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలు ఏకాగ్రం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. అధ్యక్షులుగా పెనుమల్లి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీమతి గోగినేని అర్చన, టీసీలుగా కండే పెంచలయ్య, బిల్లు బుజ్జమ్మ, మంగలి పూడి వెంకటేశ్వర్లు, మాలపాటి రామచంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరు మల్లికార్జున నాయుడు, వీరేపల్లి పార్థసారధి రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, వెంపులూరు రామకృష్ణ గౌడ్, దార్ల ఆశీర్వాదం, మంగళపూడి నవీన్, కైతే పల్లి మురళి పాల్గొన్నారు.



## ఆత్మకూరులో సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డివిజన్‌లో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్నింటిని తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి కైవసం చేసుకొంది. ఈ ఎన్నికల్లో ఎక్కడకూడా వైసిపి శ్రేణులు పోటీకి వచ్చిన పరిస్థితి లేదు. డివిజన్‌లో 93సాగునీటి సంఘాలుండగా ఓటర్లు ఎవరూ రాకపోవడం, నామినేషన్లు దాఖలు చేయనందున బట్టేపాడు, నాగినేనిగుంట, చినమాచనూరుల్లో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోగా మిగతా 90చోట్ల ఎన్నికలు జరుగగా కూటమి అభ్యర్థులే ఏకగ్రీవంగా విజయం సాధించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి టీడీపీ, జనసేన. బిజెపి నాయకులను అప్రమత్తం చేయడం, ఎన్నికలకు ప్రోత్సహించడంతో అన్నీ స్థానాలను పోటీలేకుండానే ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు.

## గిద్దలూరులో సాగునీటి సంఘాల పోలింగ్

### - డీ అంటే డీ అంటున్న ఇరువర్గాల పార్టీలు



**సైదాపూరం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం, గిద్దలూరులో సాగునీటి సంఘాల పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ నేతలు ఎన్నికలు వాయిదా వేయించాలని పట్టుబట్టారు. అయితే అందుకు వైసీపీ నేతలు ససేమిరా అనడంతో గొడవ మొదలైంది. ఇరు వర్గాల మధ్య గొడవ ఉధృతం కావడంతో రాపూరు డిప్యూటి తహ శీల్దారు వై అశోక్ కుమార్ ఎన్నికల కేంద్రం నుండి బయటకు వచ్చేసి తన కారులో వెళ్లేందుకు ప్రయత్నించడంతో.. వైసీపీ నేతలు ఆయనను అడ్డుకున్నారు. కావాలనే ఎన్నికలను జరపకుండా అధికార పార్టీ నేతలు కుట్రలు చేస్తున్నారని వైసీపీ నేతలు దగ్గర నామినేషన్ పత్రాలు అధికారులు సేకరించినప్పటికీ కూడా ఎన్నికలను జరగకుండా చేశారని వైసీపీ నేతలు ఆవేదన వ్యక్తపరిచారు.

## పండుగ నెలలో ముహూర్తాలు ఉన్నాయి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పండుగ నెలలో ముహూర్తాలు ఉన్నట్లు జ్యోతిష శిరోమణి డాక్టర్ జివిబి మురళీకృష్ణ తెలిపారు. శని వారం ఆయన ఈ విషయంపై **మేజర్‌న్యూస్** కు తగిన వివరాలు తెలియజేశారు. ఈనెల 16వ తేదీ నుండి సౌరమానం ప్రకారం సూర్యుడు ధనస్సు రాశి ప్రవేశం ఉంటుందని కనుక ధనుర్మాసం వస్తుందని తెలియ జేశారు. ధనుర్మాసం జరుగుతున్న సందర్భంలో చాంద్రమానం ప్రకారం పుష్య మాసం కలిస్తేనే శూన్య మాసం అవుతుందని జ్యోతిష శిరోమణి తెలిపారు. చాంద్రమానం ప్రకారం ఈనెల 31వ తేదీ నుండి పుష్య మాసం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పండుగ నెల అయినప్పటికీ డిసెంబర్ 26వ తేదీ వరకు శుభ ముహూర్తాలు ఉన్నాయని అనగా వివాహ, గృహ రంభ, గృహప్రవేశ ముహూర్తాలు ఉన్నట్లు జ్యోతిషశిరోమణి మేజర్ న్యూస్ కు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి వచ్చే సంవత్సరం జనవరి 30 వరకు శూన్య మాసం ఉంటుందని ఎటువంటి ముహూర్తాలు లేవు అన్నారు. 2025 సంవత్సరం జనవరి 31 నుండి మాఘ మాస ముహూర్తాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పెద్దచెరువు నీటి సంఘం అధ్యక్షులుగా గంటా ఏకగ్రీవం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి గ్రామంలోని పెద్ద చెరువు అధ్యక్షునిగా గంటా సుబ్బానాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా జనసేన బలపరిచిన ఒంగోలు కొండమ్మ ఎన్నికయ్యారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు నీటి సంఘాల ఎన్నికలను ఏకగ్రీవం పై మండల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దాదాపు మండలంలోని అన్ని కమిటీలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం అయితే పంతాలు, పట్టింపులు ఉండకపోవడంతోపాటు, సాగుపరంగా, అటు రాజకీయంగా వనగూరే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఏకగ్రీవం ఆలోచన జలదంకి మండలంలో విజయవంతం అయ్యింది. టీసీలుగా మారుబోయిన నారాయణ, కుట్టుబోయిన వెంకటేశ్వర్లు, వాకా శ్రీనివాసరెడ్డి, జంపాని ప్రసాదు ఎన్నికయ్యారు. టెంకవారి పాలెం చెరువుకు ఒంగోలు మాల్యాద్రి అధ్యక్షునిగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా గోసు రాములు ఎన్నికయ్యారు. అన్నవరం చెరువు అధ్యక్షులుగా పూనూరు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కాపుగర్ల తిరుపతమ్మ ఎన్నికయ్యారు.

## పోలీసుల అదుపులో ఇద్దరు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహిళ మెడలో సరుడు చోరీ సంఘటనలో శనివారం తెల్లవారుజామున ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. మండలంలోని గన్నేపల్లి పంచాయతీలో వెలసి ఉన్న శ్రీఅదవి పేరంటాలమ్మ ఆలయ సమీపంలో శుక్రవారం కోదారి పద్మావతి మెడలో ముగ్గురు వ్యక్తులు సరుడు చోరీ చేసి పారిపోయిన విషయం విధితమే. వారు ముగ్గురు హైదరాబాదు బస్సులో వెళుతుండగా గండిపాళెం గ్రామంలో స్థానికులు పట్టుకునే క్రమంలో ఇద్దరు తప్పించుకోగా ఒకరు దొరికారు. మిలిగిన ఇద్దరు కోసం ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపడుతుండగా వరికుంటపాడు మండలం గొల్లపల్లి వద్ద సంచరిస్తుండడంతో ఆద పులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.

# నెల్లూరులో ఘనంగా జోస్ ఆలుక్కాస్ షో రూమ్





**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంట లేఔట్ లో జోస్ ఆలుక్కాస్ షో రూమ్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీనటి పాయల్ రాజ్ పుత్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల్లూరులో ప్రారంభమైన షోరూం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం జోస్ ఆలుక్కాస్ మేనేజింగ్ డైరెక్టర్లు వర్గీస్ ఆలుక్కాస్, పాల్ జె.ఆలుక్కాస్‌లు తమ షోరూం ప్రారంభం సందర్భంగా 60వేలు విలువైన బంగారు ఆభరణాలు, వజ్రాలు కొనుగోలుపై ఒక ప్రోత్సాహకమైన బంగారు నాణాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ ఆఫర్ డిసెంబర్ 18 వరకు అందుబాటులో ఉంటుందన్నారు అలాగే వజ్రాల ఆభరణాలపై 20శాతం ప్లాటినం ఆభరణాలపై ఏడు శాతం డిస్కౌంట్ కూడా ఇస్తున్నామని వెండి నగలపై తరుగు చార్జీలు ఉండవని ప్రకటించారు. ప్రతి కొనుగోలుతో ఒక ప్రత్యేక బహుమతి కూడా ఉంటుందన్నారు తమ షోరూమును విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కరెంటు బిల్లులపై సీపీఎం నిరసన కార్యక్రమం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని కరెంటు బిల్లుల్లో మోపడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు సిటీ పరిధిలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలకి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా నాలుగో డివిజన్ పరిధిలోని కిసాన్ నగర్ సెంటర్ నుండి సిపిఎం కార్యకర్తలు నాయకులు సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిసాన్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించి, డిసెంబర్ మాసంలో వచ్చిన అధిక బిల్లులను తగలబెట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, నగర కమిటీ సభ్యులు ఎం.చిరంజీవి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని అన్నారు.గత సంవత్సరం చెల్లించిన కరెంటు బిల్లు పేరుతో ఈ సంవత్సరం అదనపు భారాలు మోపడం సరి అయిన చర్య కాదని అన్నారు. ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని ఆదానికి కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం అదానీతో కుమ్మక్కైనదని అన్నారు.తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ, కె.ఏమేలు, కే.చెంగయ్య, పి.వేణు శాఖా కార్యదర్శులు షేక్. రవుఫ్, ఎస్ అంకయ్య, ఎం.అశోక్, స్థానిక నాయకులు రాంబాబు, నాగయ్య, రవుఫ్, తిరుపాలు, నాగరాజు, అహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోయడవల్లిలో ఉచితవైద్యశిబిరం

## 138మందికి వైద్యపరిక్షలు

## ‘కేతా” చొరవతో డాక్టర్ ప్రమీల వైద్యసేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలో శనివారం ప్రత్యేక మెగా ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించగా బెంగుళూరుకు చెందిన వైద్యనిపుణులు డాక్టర్ మాదమాల ప్రమీల ప్రజలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి ప్రత్యేక చొరవ, శ్రద్ధతో ఆరేడు సంవత్సరాలుగా తమ సమీపబంధువు డాక్టర్ ప్రమీల ద్వారా రెండు నెలలకొకదపా ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం, ప్రజలకు వైద్యపరిక్షలు నిర్వహించడం, మందులు ఉచితంగా అందించడం సాగుతోంది. శనివారం నిర్వహించిన శిబిరంలో 138మందికి వైద్యపరిక్షలు నిర్వహించి మందులను కూడా ఉచితంగా అందజేశారు. షుగర్, బిపి వ్యాధిగ్రస్థలకు రెండునెలలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆలంబన ఫౌండేషన్ -ఇండియా వారు మందులను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రమీల ప్రజలకు ఆరోగ్యం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. కేతా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ.. తమ గ్రామస్థులు ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యాంగా తనవంతుగా చొరవతీసుకొని డాక్టర్ ప్రమీలద్వారా వైద్యశిబిరాలను కొనసాగిస్తున్నానన్నారు. ఈ శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని విజయభాస్కరరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో చెర్లోయడవల్లి సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం షంషాద్‌బేగమ్, మాధురి, మమత, ఆశాకార్యకర్త కాంతమ్మ, ఆత్మకూరు బిఎస్ఆర్ హాస్పిటల్ సిబ్బంది పెంచలయ్యలు పాల్గొని శిబిరంలో సేవలందించారు. క్రమం తప్పకుండా తమ ఆరోగ్యంకోసం ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ ప్రమీల, నిర్వాహకులు కేతా విజయభాస్కరరెడ్డిలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## జొన్నవాడ దర్శన వేళల్లో మార్పు..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళల్లో మార్పులు చేశామని ఆలయ ఈఓ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 16,2024 నుంచి జనవరి 15, 2025 వరకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4.30ని నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తుల దర్శనం చేసుకోవచ్చు అని తెలిపారు. శుక్రవారం మాత్రము ఉదయం 5:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4:30ని నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పిస్తామన్నారు. ఈ సమయం మార్పును భక్తులందరూ గమనించ వలసినదిగా ఈవో తెలిపినారు.

## ముత్తుకూరు జంక్షన్ ఫ్లైఓవర్‌లోని పెయింటింగ్ చిత్రాలను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ముత్తుకూరు జంక్షన్ ఫ్లై ఓవర్ సుందరీ కరణ పనుల్లో భాగంగా జరుగుతున్న పెయింటింగ్ చిత్రాలను కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు. అనంతరం స్థానిక బట్వాడి పాలెం కూడలిలోని ప్రజా మరుగుదొడ్లను ఇంతవరకు ప్రారంభించకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానందుకు అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు వాటిని వెంటనే ప్రారం భించి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన సిమెంట్ స్తంభాలు రోడ్లపై ఉండటాన్ని గమనించిన కమిషనర్ వాటిని ఆయా ప్రాంతాల నుంచి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అందుబాటులోకి వచ్చిన

# భాగి బ్యాటరీ వాహనం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని ప్రయాణికుల భాగి బ్యాటరీ వాహనం మరమ్మతులు పూర్తి చేసుకుని ప్రజా ప్రయోజనం తిరిగి అందుబాటులోకి వచ్చింది. కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు కార్యాలయం పని వేళల్లో ఉదయం 9 నుంచి 10:30 వరకు సాయంత్రం ఐదు నుంచి 6:30 వరకు కార్యాలయ సిబ్బందికి, ప్రజలకు ప్రధాన గేటు మార్గం నుంచి కార్యాలయం లోపల వరకు తిరిగేలా వాహనాన్ని నడిపించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రోజు పూర్తిస్థాయిలో కార్యాలయానికి విచ్చేయు ప్రజలకు వృద్ధులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.